
# క్రొత్త సంఘాలపై తీతు ప్రాంతీయ పర్యవేక్షకునిగా పనిచేశాడు

## ప్రాంతీయ పర్యవేక్షకులను నియమించండి-వారు క్రొత్త సంఘాలకు నాయకులను నియమిస్తారు

పిల్లలకు బోధించేవారు R1b పాఠం చదివి అధ్యయనం చేయాలి

**1. మీ హృదయాన్ని ప్రార్థనతోనూ దేవుని వాక్యంతోనూ సిద్ధపర్చుకొండి.**



**దయచేసి పౌలు తీతుకు వ్రాసిన పత్రికను చదివి** ఒక ప్రాంతీయ పర్యవేక్షకుడు ఏం చేస్తాడో తెలుసుకొండి.

- మనకు ప్రాంతీయ పర్యవేక్షకులు ఎందుకు అవసరం? (పర్యవేక్షకులను “బిషప్”లు అనవచ్చు లేదా మరేదైనా పదం ఉపయోగించవచ్చు)

*(జవాబు : క్రేతులో ఉండి క్రొత్త సంఘాల విషయంలో తీతు చేసినట్టుగా మన క్రొత్త సంఘాలపై కూడా ఎవరో ఒకరు ఉండి, వారికి ఎవరు కాపరిగా ఉండి నడిపించాలో సూచించి వారికి శిక్షణనివ్వాలి. క్రొత్త సంఘాలు ఈ పనిని తమంతట తాము చేసుకొనేంత పరిణితిని కలిగి ఉండవు. పౌలు తిమోతికి మరియు తీతుకు వ్రాసిన ఉత్తరాలలో ప్రాంతీయ పర్యవేక్షకులకు మరియు కాపరులకు ఉండవల్సిన లక్షణాలేమిటో, వారి వ్యక్తిత్వమే విధంగా ఉండాలో వారి విధులేమిటో స్పష్టంగా వ్రాశాడు. అ॥కా॥13:1-3లో సూచించినట్టుగా అంతియొకయ వంటి పరిణితి చెందిన సంఘం, క్రొత్త కాపరులను తానే ఎంపికచేసి నియమించవచ్చు)*

**తీతు 1:1-3లో క్రింది విషయాలు కనుక్కోండి.**

- యేసు ప్రభువుకు సంబంధించినంతవరకు పౌలు స్థానమేమిటి?
- దేవుడు పౌలుకు ఏమి అప్పగించాడు?

**తీతు 1:4-5లో తెలుసుకోవల్సిన విషయాలు**

- తీతుకు పౌలుతో ఉన్న సంబంధం?
- పౌలు తీతును క్రేతులో ఎందుకు వదిలి వెళ్ళాడు?
- క్రేతులోని క్రొత్త సంఘాల విషయంలో ఏం చేయమని ఆ ప్రాంతాపు పర్యవేక్షకుడైన తీతుకు పౌలు చెప్పాడు?

**2 కొరింథి.2-12-13లో** తన ఆత్మీయ కుమారుడైన తీతుతో సహవాసాన్ని పౌలు ఎంత విలువైనదిగా ఎంచుకొన్నాడో చూడండి.

**2 కొరింథి.7:5-7లో క్రింది విషయాలు తెలుసుకొండి.**

- తీతును గురించి ఇతరులేమనుకొన్నారు?
- తీతు తనతో ఉన్నప్పుడు దేనిని భరించడానికి పౌలు ఇష్టపడ్డాడు?
- క్రొత్త కాపరులకు లేదా నాయకులకు ఉండవల్సిన అర్హతలేమిటో తీతు 1:6-9లో కనుక్కోనండి.
- సంఘ పెద్ద కుటుంబం ఏ విధంగా ఉండాలి?
- సంఘ పెద్ద వ్యక్తిత్వం ఏ విధంగా ఉండాలి?

**తీతు 1:10-16లో** ఈ పెద్దలు సరిదిద్దగలిగిన సమస్య ఏమిటో తెలుసుకొండి.

కొన్ని విషయాలు అసంపూర్తిగా వదిలేయబడ్డాయని పౌలు తీతుతో చెప్పాడు (తీతు 1:5)

**తీతు 2:1–10 చదివి** సరిచేయవల్సిన విషయాలేమిటో తెలుసుకొండి క్రింద సూచించబడిన వారికి తీతు ఏం ఉపదేశించాలని చెప్పబడ్డాడు?

- వృద్ధులు
- వృద్ధ స్త్రీలు
- యౌవనస్థులు
- బానిసలు
- (బానిసలు "స్వేచ్ఛా పౌరులు" అని పిలువబడే తమ యజమానులకు సేవచేయాలని రోమా చట్టం నిర్దేశిస్తుంది)

ఒక ప్రాంతీయ పర్యవేక్షకుడు ఈ విషయాలన్నింటిని ఎంత ఖండితంగా బోధించాలో **తీతు 2:15లో** చూడండి. **ఫిలిప్పి 2:19–30** చదివి, ఫిలిప్పి ప్రాంతంలో సేవ చేసిన ఇద్దరు ప్రాంతీయ పర్యవేక్షకులెవరో తెలుసుకొండి.

- ఈ ఇద్దరు వ్యక్తులు ఎటువంటి వారు?
- వారు పౌలుతో కలిసి సంఘాలకు ఏం చేశారు?
- వారిలో పౌలుకు ఎంత నమ్మకముంది?

**2. మీ జతపనివారితో కలిసి మీ ప్రాంతంలో ఇతర సంఘాల సహకారంతో పరిచర్యను సమన్వయ పర్చడానికి ప్రణాళిక తయారుచేయండి.**

సరియైన వ్యక్తులకు సరియైన పనిని అప్పగించడానికి కావల్సిన జ్ఞానం దయచేయమని కలిసి ప్రార్థించండి.

- మీ సంఘాలన్నింటిని ఎవరు పర్యవేక్షించాలనే విషయమై ఒక అంగీకారానికి రండి. సంఘాలను స్థాపించిన అపొస్తలుడైనా సరే లేదా వాటిపట్ల యదార్థమైన శ్రద్ధకలిగిన నాయకుడైనా సరే. క్రొత్త నిబంధనలో అటువంటి అపొస్తలులు వేరే ప్రాంతం నుండి వచ్చి క్రొత్త సంఘాలు స్థాపించారు.
- పర్యవేక్షకుడు క్రొత్త నాయకులకు శిక్షణనివ్వగలడా? ఇవ్వలేకపోతే ఇతర నాయకులపేర్లను కూడా ప్రతిపాదించాలి. అంటే తీతు మరియు తిమోతిల పేర్లను పౌలు ప్రతిపాదించినట్టుగా అన్నమాట.

క్రొత్త పర్యవేక్షకులు ఏం చేయాలో **సూచించండి :**

- పౌలువలె క్రొత్త సంఘాలను దర్శించి ప్రోత్సహించి వారికి ఉత్తరాలు వ్రాయాలి.
- అతడు తనతోపాటు క్రొత్త నాయకులను వెంటబెట్టుకొని వెళ్ళాలి. వారు ఇతరులకు ఉపదేశాన్నందించడం ఎలాగో అతని నుండి నేర్చుకొంటాడు. (2 తిమోతి 2:2)
- క్రొత్త నిబంధన నిర్దేశించిన పనులను తమ సంఘాలు నిర్వర్తించగలిగే దాకా క్రొత్త నాయకులకు శిక్షణనివ్వగల కాపరులను ఏర్పాటుచేయాలి.

సువార్త ఉద్యమం ఇంకా చిన్నదిగా ఉన్నప్పుడు క్రొత్త సంఘాలను స్థాపించిన అపొస్తలుడే ప్రాంతీయ పర్యవేక్షకునిగా పనిచేయాలి (అపొ.కా. 14:21–23) అపొస్తలుడు మరే ప్రదేశానికైనా పరిచర్య నిమిత్తం వెళ్ళడానికి సిద్ధపడితే తాను శిక్షణనిస్తున్న వారిలో ఎవరికైనా ఆ ప్రాంతంలో దేవుని సేవను పర్యవేక్షించే బాధ్యత అప్పగించాలి (ఫిలిప్పి 2:19–24)

- క్రొత్త కాపరులకు లేదా నాయకులకు శిక్షణనిస్తున్న కాపరులందరికి పౌలు–తిమోతి అధ్యయన పాఠాలు అందేలా చూడండి లేదా అటువంటివే మరే ఇతర పాఠాలైనా ఫర్వాలేదు.
- సంఘాలు తమ పరిచర్యను సమన్వయ పర్చుకోవడానికి సహాయం చేయండి.
- నమ్మకంగా సేవచేసే నూతన నాయకులను బహిరంగంగా అందరి ముందు ప్రతిపాదించడానికి కార్యక్రమం రూపొందించండి.

- వారి మీద చేతులుంచి అందరిముందు వారికి బాధ్యత నప్పగించాలి. (2 తిమోతి 1:6; 1 తిమోతి 4:4)
- వారిని గౌరవించాలని సంఘాలను ఉపదేశించండి (1 కొరింథి 16:10–11; ఫిలిప్పి 2:29)
- పాపంలో ఉన్నవారికి అటువంటి అధికారం ఇవ్వకుండ జాగ్రత్తపడండి (1 తిమోతి 5:22)

ప్రాంతీయ పర్యవేక్షకులకు క్రింది విషయాలు బోధించడానికి ఒక అపొస్తలుని ఏర్పాటు చేయండి.

- క్రొత్త సంఘాల అవసరాలేమిటో తెలుసుకొనే విధంగా ఆ సంఘ కాపరులతో ఏ విధంగా మాట్లాడాలో చెప్పాలి.
- వివిధ సంఘ సభ్యులు ఏం చేస్తున్నారో చేయవల్సినవి ఏమిటో తెలుసుకోవడం ఎలాగో చెప్పాలి.
- తీతు 1:6–9లో చెప్పబడిన అర్హతలు కలిగిన పెద్దల కొరకు అన్వేషించడం ఎలాగో చెప్పాలి.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జతపని వారితో కలిసి కార్యక్రమం రూపొందించండి.**

2 కొరింథి 2:12–13 మరియు 7:5–7 నుండి తీతును గూర్చి చెప్పండి.

ఫిలిప్పి 2:19–30 నుండి తిమోతి మరియు ఎపఫ్రొదితులను గురించి చెప్పండి. నమ్మకమైన మరియు ఉపయోగకరమైన సహాయకులను ఇవ్వడం ద్వారా ప్రభువైన యేసు తన సేవకులను ఏ విధంగా ఆశీర్వదిస్తాడో వివరించండి.

**వివరించండి :**

- ప్రాంతీయ పర్యవేక్షకుల అవసరమేమిటో, వారేం చేస్తారో వివరించండి (1, 2 భాగాల నుండి)
- అపొస్తలులేంచేస్తారో వివరించండి (2వ భాగం నుండి)

**పిల్లలు** తాము సిద్ధపర్చుకొన్న అంశాలను ప్రదర్శించాలి

విశ్వాసులు తమకు తెలిసిన ఒక ప్రాంతీయ పర్యవేక్షకుని వ్యక్తిత్వం, అతడు చేసిన మంచిపని మరియు పొందిన ఆశీర్వాదాలను గూర్చి సాక్ష్యమివ్వాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి సంఖ్యాకాండం 9:1–8 చదవండి తమ ద్వార బంధాల మీద గొఱ్ఱెపిల్ల రక్తాన్ని ప్రోక్షించిన గృహాలలోని జ్యేష్ఠ సంతానాన్ని కాపాడి తమను ఐగుప్తు దాస్యం నుండి దేవుడు ఏ విధంగా విడుదల చేశాడో మననం చేసుకొంటూ ఇశ్రాయేలీయులు అరణ్యంలో పస్కా గొఱ్ఱెపిల్లను తిన్నారు.

ఇద్దరు లేదా ముగ్గురుగా కూడి ఒకరికొరకొకరు ప్రార్థించండి, ప్రణాళికలను నిర్ధారించుకొండి. మరియు ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

**మార్కు 10:42–45** చదివి 45వ వచనం **కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net